

# విభారె తెలుగు దినపత్రిక
# VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 28 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 50 పేజీలు : 4 వెల : రూ

## గులాబ్' తుఫాన్ ప్రభావం..

# ఏపి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు

ఉత్తరాంధ్ర జిల్లాలపై తీవ్ర ప్రభావం
గోదావరి జిల్లాలోనూ గులాబ్ ఎఫెక్ట్
శాఖ మేఘాద్రి గడ్డ రిజర్వాయర్‌లో గరిష్ఠ స్థాయికి చేరిన నీరు
ఈ నెల 28న మరో అల్పపీడనం వాతావరణ శాఖ హెచ్చరిక



అమరావతి విశాఖపట్నం సెప్టెంబర్ 27 'గులాబ్' తుఫాన్ ప్రభావంతో ఆదివారం సాయంత్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పునరావాస చర్యలు కొనసాగుతున్నాయి. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తొలగిస్తున్నారు. కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు ఫీల్డ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. చాలచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురస్తాయి. సముద్రం అలజడిగా ఉంది. మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్ళరాదు. ప్రజలు ఇంటి నుంచి బయటకు రావొద్దు. సురక్షితంగా ఇంట్లోనే ఉండాలి' అని విపత్తు నిర్వహణశాఖ కమిషనర్ కె కన్నబాబు తెలిపారు.గులాబ్ తుఫాన్ ప్రభావంతో ఉత్తరాంధ్రలో తీరం వెంట గంటకు 80?90 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. కోస్తాంధ్ర జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జోరు వర్షాలతో నాగావళి పరవళ్లు తొక్కుతోంది. తోటపల్లి ప్రాజెక్ట్ వద్ద నీటి ప్రవాహం పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మడ్డువలస వద్ద కూడా అదే పరిస్థితి ఉంది. హిర మండలం గొట్టాబ్యారేజీ వద్ద వంశధారలో నీటి ప్రవాహం పెరగడంతో 22 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడిచిపెడుతున్నారు.

శాఖ మేఘాద్రి గడ్డ రిజర్వాయర్‌లో నీరు గరిష్ఠ స్థాయికి చేరింది. శాఖ మేఘాద్రి గడ్డ రిజర్వాయర్‌లో నీరు గరిష్ఠ స్థాయికి చేరింది. అరవై ఒక్క అడుగుల గరిష్ఠ స్థాయిలో నీరు ఉండే ఈ రిజర్వాయర్లో తాజాగా 61 అడుగుల నీరు చేరింది. ఇంకా ఎగువ ప్రాంతాల నుంచి ఇన్ ఫ్లో కూడా ఎక్కువగా ఉంది. దీంతో అధికారులు అర్ధరాత్రి 2 గంటల సమయంలో డ్యామ్ నాలుగు గేట్లను ఎత్తి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన 12 సంవత్సరాల్లో ఈ మధ్య ఎప్పుడూ కూడా రిజర్వాయర్లోకి ఈ రకంగా వర్షపు నీరు రాలేదని అధికారులు తెలిపారు.

**గోదావరి జిల్లాలోనూ గులాబ్ ఎఫెక్ట్**

తూర్పుగోదావరి జిల్లాలో గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్‌తోతో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో జలమయమయ్యాయి. ఏజెన్సీలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోకవరం మండలం ఇటికాయల పల్లి గ్రామంలో ఇళ్లలోకి నీరు రావడంతో మోటార్లతో నీటిని తోడు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజమండ్రి నగరంలో పలు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో



రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాతేరులో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో కడియం మండలంలో అత్యధిక వర్షపాతం 137.2 మిల్లీమీటర్లు నమోదయింది. ఏజెన్సీలో కూడా ఏకధాటిగా వర్షం కురుస్తోంది.

**అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఆ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న 86 వేల కుటుంబాలను గుర్తించి తుపాను షెల్టర్లకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం



అమరావతి: గులాబ్ తుపాను, అనంతర పరిస్థితులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. తుపాను అనంతర పరిస్థితులను సీఎస్ ఆదిత్య నాథ్ దాస్ సీఎం జగన్‌కు వివరించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వర్షం తగ్గుముఖం పట్టగానే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అరగంటకూ విద్యుత్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తెచ్చుకోవాలని సూచించారు. ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకుని, విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆదేశించారు.ఇవాళ కూడా అక్కడే ఉండి సహాయక చర్యలను

అధికారులకు సీఎం వైఎస్ జగన్ ఆదేశం
తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్




పర్యవేక్షించాలని సీఎస్‌కు ఆదేశించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. బాధిత ప్రాంతాల్లో మానవతా దృక్పథంతో ఉదారంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. బాధితులకు సహాయం చేయడంలో వెనకడుగు వేయొద్దని అన్నారు. సహాయక శిబిరాల్లో అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, మంచి వైద్యం, రక్షిత తాగునీరు అందించాలన్నారు. అవసరమైన అన్నిచోట్లా సహాయక శిబిరాలను తెరవాలని సీఎం అధికారులను ఆదేశించారు.విశాఖ నగరంలో ముంపు ప్రాంతాల్లో వర్షపు నీటిని పంపింగ్ చేసి తొలగించే పనులు ముమ్మరంగా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. సహాయ శిబిరాల నుంచి బాధితులు వెళ్లేటప్పుడు కుటుంబానికి రూ.1000 చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని ఆదేశించారు.తాగునీటి వనరులు వర్షపు నీరు కారణంగా కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున వాటర్ ట్యాంకర్లు ద్వారా తాగునీటిని అందించాలని సూచించారు. జనరేటర్లతో వాటర్ స్కీంలు నిర్వహించాలని, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేయాలన్నారు. నష్టం అంచనాలు వెంటనే సిద్ధంచేసి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్యుమరేషన్ చేసేపటప్పుడు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.ఒడిశాలో కూడా బాగా వర్షాలు కురుస్తున్నందున, అకస్మాత్తుగా వర్షాలు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. వంధార, నాగావళి నదీ తీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట వారిని సహాయ శిబిరాలకు తరలించాలని, రిజర్వాయర్లలో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. నీటిని విడుదల చేయాలన్నారు. ఈ సమీక్షలో విజయనగరం నుంచి సమీక్షలో మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖ నుంచి మంత్రి అవంతి శ్రీనివాస్, విపత్తు నిర్వహణ కమిషనర్ కన్నబాబు, శ్రీకాకుళం నుంచి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు.

## కోవిడ్ ఆనవాళ్ల కోసం డబ్ల్యూహెచ్‌వో మళ్లీ దర్యాప్తు..

జెనీవా: కరోనా వైరస్ ఎక్కడ పుట్టింది ? దాని ఆనవాళ్లు ఏంటి ? అది ఎలా వ్యాపించింది ? ఇలాంటి అంశాలను తేల్చేందుకు మరోసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. కోవిడ్19 ఆనవాళ్లను గుర్తించేందుకు రెండోసారి డబ్ల్యూహెచ్‌వో విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయని వాల్ స్ట్రీట్ జర్నల్ ఓ కథనం రాసింది. చైనాలోని వుహాన్ నుంచి వైరస్ వ్యాపించిందన్న ఆరోపణలపై గతంలో ఓసారి డబ్ల్యూహెచ్‌వో నిపుణుల బృందం దర్యాప్తు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ బృందం వుహాన్‌పై ఎటువంటి అనుమానాలు లేవని స్పష్టం చేసింది. ఈసారి సుమారు 20 మంది కొత్త శాస్త్రవేత్తలతో మళ్లీ వైరస్ పుట్టుకపై స్టడీ చేయనున్నట్లు తెలుస్తోంది.కొత్త ఆధారాల కోసం నిపుణులు అధ్యయనం చేపట్టనున్నారు. వుహాన్ ల్యాబ్ నుంచి కరోనా వైరస్ వ్యాపించినట్లు వస్తున్న ఆరోపణల్ని కూడా వాళ్ల స్టడీ చేస్తారు. దర్యాప్తు చేపట్టబోయే కొత్త బృందంలో.. ల్యాబరేటరీ సేఫ్టీ స్పెషలిస్టులు, బయోసెక్యూర్టీ నిపుణులు





ఉండనున్నారు. జెన్యు స్టడీలో నిష్ణాతులైనవారిని కూడా ఎంపిక చేశారు. సార్స్ సీవోవీ2 వైరస్ ఆనవాళ్ల గురించి వాళ్లంతా అధ్యయనం చేస్తారు. భవిష్యత్తులో రాబోయే వైరస్ ఉత్పాతాల గురించి కూడా ఆ బృందం అధ్యయనం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైరస్‌కు, మానవులకు ఉన్న లింకు గురించి కూడా నిపుణులు విశ్లేషించనున్నారు.

## ధర్మపథం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్

తాడేపల్లి: దుర్గగుడిలో ధర్మపథం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ధర్మ ప్రచారం కోసమే ప్రత్యేకంగా ధర్మపథం కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టింది. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధర్మపథం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో దేవాదయశాఖమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి భారతీయుడికి డిజిటల్ హెల్త్ ఐడీ : ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: ఆయుష్మాన్ భారత్ డిజిటిల్ మిషన్‌ను ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య చికిత్సను అందించడంలో ఎదురయ్యే సమస్యను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పరిష్కరిస్తుందని ఆయన అన్నారు. ఈ స్కీమ్ కింద ప్రతి భారతీయుడికి డిజిటల్ హెల్త్ ఐడీని ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక పౌరుడి హెల్త్ రికార్డు డిజిటల్ పద్ధతిలో సురక్షితంగా ఉంటుందన్నారు. డిజిటలైజేషన్ వల్ల ఆరోగ్య నియంత్రణ మరింత సులభం అవుతుందని ప్రధాని అన్నారు. టెక్నాలజీ ఆధారంగా.. ఆయుష్మాన్ భారత్ రోగుల సేవల గురించి దేశవ్యాప్తగా అన్ని హాస్పిటళ్లకు విస్తరిస్తుందన్నారు. సాంకేతికంగా బలమైన ఫ్లాట్‌ఫామ్‌తో సులభమైన వైద్య చికిత్స వీలవుతుందన్నారు. డిజిటల్ మౌళిక సదుపాయాలు ఇండియాలో భారీ స్థాయిలో ఉన్నాయని, దేశంలో యూపీఐ విధానంలో అన్ని పనులు జరుగుతున్నాయని, 118 మంది మొబైల్ వినియోగదారులు ఉన్నారని, 80 కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నారని, 43 కోట్ల మందికి జన్‌ధన్ అకౌంట్లు ఉన్నాయని, ఇలాంటి భారీ డిజిటిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ దేశంలోనూ లేదని మోదీ అన్నారు. ఉచిత వ్యాక్సిన్ ఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా 90 కోట్ల వ్యాక్సిన్ డోసులను ఇచ్చామని, దీంతో ఓ రికార్డును క్రియేట్ చేశామన్నారు. టీకాలు తీసుకున్నవారందరికీ సర్టిఫికేట్లు ఇచ్చామని, ఈ ఘనతలో కోవిన్ పోర్టల్ పాత్ర కీలకమైందని మోదీ ప్రశంసించారు. భారతీయ వైద్య ఆరోగ్య రంగంలో కల్పించే సదుపాయాల అంశంలో ఆయుష్మాన్ డిజిటిల్ మిషన్ విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని మోదీ అన్నారు. మూడేళ్ల క్రితం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభిచామని, ఇప్పుడు డిజిటల్ మిషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రధాని తెలిపారు. ఇవాళ వరల్డ్ టూరిజం డే అని, ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకుంటే, అప్పుడు టూరిస్టులు కూడా ఎక్కువ సంఖ్యలో వస్తారన్నారు. అందుకే హిమాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవుల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు.డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బందికి మోదీ థ్యాంక్స్ చెప్పారు. వ్యాక్సినేషనైనా లేక కోవిడ్ చికిత్స అయినా, వైద్య సిబ్బంది సహాయం వల్లే కరోనా పోరాటంలో భారీ ఊరట దక్కిందన్నారు.

## ఏపీలో కొత్తగా 618 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 38,069 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 618 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 6 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 14,142 కు చేరింది. గత 24 గంటల్లో 1,178 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,89,391 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సోమవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 12,482 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,47,459 కు చేరింది. ఏపీలో ఇప్పటి వరకు 2,81,32,713 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




## తుఫాను బాధితులకు టీడీపీ శ్రేణులు సాయం అందించాలి: చంద్రబాబు



అమరావతి: గులాబ్ తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని...తీరం వెంబడి బలమైన గాలులు వీస్తుండంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తమ వంతు సాయం అందజేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడంలో సహాయం అందించాలని తెలిపారు. బాధితులకు టీడీపీ శ్రేణులు అన్ని విధాల అండగా నిలవాలన్నారు. గులాబ్ తుఫాను ప్రభావంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించాలని చంద్రబాబు నాయుడు సూచనలు చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 28 సెప్టెంబరు 2021

## ఎన్నికల కేబినెట్ లు

వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని యూపీ, పంజాబ్ విస్తరణలు చేస్తున్నాయి. పంజాబ్. యూపీలో విస్తరించారు. జాబ్ కొత్త మంత్రులు చండీగఢ్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి కెప్టెన్ క్యాబినెట్‌లో చేరిన బ్రహ్మ మొహీంద్ర, మన్‌ప్రీత్ బాదల్, ట్రిప్ట్ రజిందర్ బజ్వా, అరుణ చౌదరి, సుఖ్ సర్కారియా, రానా గుర్జిత్, రజియా సుల్తానా, విజయేంద్ర సింగ్లా, భరత్ భూషణ్ అశు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరి తరువాత, రణ్ దీప్ నభా, రాజ్ కుమార్ వెర్కా, సంగత్ సింగ్ గిల్జియాన్, పరగత్ సింగ్, అమరీందర్ సింగ్ రాజా వడింగ్, గుర్కీరత్ కోట్లీ, మొదటిసారి మంత్రులు అవుతున్నారు. 15 మంది మంత్రులు పంజాబ్ ప్రభుత్వంలో చేరారు. ముఖ్యమంత్రి చరంజిత్ చన్నీ, ఇద్దరు డిప్యూటీ సిఎంలు సుఖజిందర్ రాంధవా, ఓపి సోని ఇప్పటికే ప్రమాణ స్వీకారం చేశారు. అయితే, అంతకుముందు చివరి నిమిషంలో కుల్జీత్ నాగ్రాకు మంత్రి పదవి ఇవ్వకూడదని నిర్ణయించారు. అతని స్థానంలో, అమ్లోహ్ నుండి ఎమ్మెల్యే కాకా రణ్‌దీప్ నభా మంత్రి అయ్యారు. నగ్రా వర్కింగ్ హెడ్, కాబట్టి అతను సంస్థలో పని చేయాలి. పంజాబ్‌లోని దోబా ప్రాంతానికి కళంక నాయకుడుగా పేరుపొందిన రానా గుర్జిత్‌ని అందరూ తీవ్వ్రరంగా వ్తియతిరేకించారు. అయినా ఆయన పేరు మంత్రి వర్గంలో చేర్చారు. దీంతో అయన కూడా ప్రమాణ స్వీకారం చేశారు. రాణా గుర్జిత్ 2017 లో కెప్టెన్ సర్కార్ మంత్రివర్గంలో ఉన్నారు. అప్పుడు ఇసుక మైనింగ్‌లోఆయన పాత్రపై ఆరోపణలు ఎదుర్కొన్నాడు. రాహుల్ గాంధీ ఆమోదం తర్వాత, కెప్టెన్ రానా రాజీనామాను తీసుకున్నారు. ఇప్పుడు ఆయన చాన్నీ ప్రభుత్వంలో మళ్లీ మంత్రి అయ్యారు. మన్ ప్రీత్ బాదల్, విజయింద్ర సింగ్లా, రజియా సుల్తానా, బ్రహ్మ మోహింద్ర, అరుణ చౌదరి, భరత్ భూషణ్ అషు, ట్రిప్ట్ రాజిందర్ బజ్వా, సుఖ్ సర్కారియా పంజాబ్ కేబినెట్‌కి తిరిగి వచ్చారు. వీరు కాకుండా, రానా గుర్జిత్ ఇంతకు ముందు కెప్టెన్ క్యాబినెట్‌లో కూడా ఉన్నారు. మొదటిసారి మంత్రులైన వారిలో రాజ్‌కుమార్ వెర్కా, పరగత్ సింగ్, సంగత్ గిల్జియాన్, గుర్కీరత్ కోట్లి, కాకా రణ్‌దీప్ నభా, అమరీందర్ సింగ్ రాజా వాడింగ్ ఉన్నారు. యూపీ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలుస్తోంది. సీఎం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలోకి కొత్తగా ఏడుగురు చేరుతున్నట్టు సమాచారం. ఆ ఏడుగురు మంత్రులు ఇవాళ రాజ్‌భవన్‌లో ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లుచేశారు అధికారులు. ఈ రోజు మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేయనున్నవారిలో సంగీతా బింద్, జితిన్ ప్రసాద, చత్రాపాల్ గ్యాంగ్వార్, దినేష్ ఖటిక్, కృష్ణ పాశ్వాన్ చేస్తారని ప్రచారం జరుగుతోంది. యోగి ప్రభుత్వంలో 53 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో 23 మంది క్యాబినెట్ మంత్రులు, తొమ్మిది మంది రాష్ట్ర మంత్రులు (స్వతంత్ర బాధ్యతలు), 21 మంది రాష్ట్ర మంత్రులు ఉన్నారు. ఇది మరో ఏడుగిరి చోటు లభిస్తోందియూపీలో రానున్న ఎన్నికలు బీజేపీకి అత్యంత కీలకం. అందుకే గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది ఆ పార్టీ. ఇప్పటికే కేంద్రమంత్రివర్గ విస్తరణలో యూపీకి అధిక ప్రాధాన్యత కల్పించింది. తాజాగా యూపీ కేబినెట్ విస్తరణపై దృష్టి పెట్టింది. 2022 ఆరంభంలో జరగనున్న యుపి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపి తన మిత్రపక్షాలతో ఎలా వ్యవహరించాలని ఇష్టపడుతుందో కూడా ఈ విస్తరణలో కనిపిస్తోంది. అప్నా దళ్ (సోనేలాల్) , నిషాద్ పార్టీల నుండి నాయకులకు యోగి మంత్రివర్గంలో స్థానం కల్పించవచ్చని బీజేపీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. క్లీన్ ట్రాక్ రికార్డ్ ఉన్న నాయకులకు మాత్రమే ఈ మంత్రి వర్గ వస్తరణలో చోటు దక్కుతుందని అంటున్నారు. ఇలాంటివారికి మాత్రమే రాబోయే ఎన్నికల్లో ప్రాధాన్యత ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## అప్పుడే 2024 చర్చ మొదలు

విజయవాడ, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)ఏపి రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైందా ? రెండున్నరేళ్ల ముందే ఎన్నికల పొత్తుల మాట తెరపైకి వస్తోందా? మాజీ మంత్రి పితాని జనసేనపై చేసిన వ్యాఖ్యల వెనుక కారణం ఏంటి? జనసేనతో ప్రయాణంపై టిడిపిలో ఉన్న మాటే ఆయన చెప్పారా? ఈ చర్చ ఎటువెళుతోంది? దీనిపై బిజెపి ఏమంటోంది?ఏపి లో ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు కూడా పూర్తి కాలేదు. కానీ, 2024 లో జరిగే ఎన్నికల్లో పొత్తుల చర్చలు మాత్రం అప్పుడే మొదలయ్యాయి. ఏపిలో ప్రస్తుతానికి బిజెపి- జనసేన మిత్ర పక్షాలుగా ఉన్నాయి. 2019 ఎన్నికలు జరిగిన కొద్దినెలలకే ఈ రెండు మేం కలిసి సాగుతాం అంటూ ప్రకటన ఇచ్చాయి. తిరుపతి ఉప ఎన్నికలో కూడా కలిసి పోటీ చేశాయి. అయితే కొద్దినెలల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలు?ఆ తరువాత జరిగిన పరిషత్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా?పరోక్షంగా టిడిపి ? జనసేన కలిసి గ్రామాల్లో ఎన్నికలకు వెళ్లాయి. ఇది విధాన నిర్ణయం కాకపోయినా?పార్టీ లైన్ ను భిన్నంగా జరిగినా.. అటు టిడిపి పెద్దలు గాని?.ఇటు జనసేన వర్గాలు గాని దీన్ని పట్టించుకోలేదు. రాష్ట్ర స్థాయిలో ఎవరు ఎవరితో ఉన్నా?..గ్రామ స్థాయిలో కార్యకర్తలు, నేతల ఇష్టాలకు అనుగుణంగానే ఈ రెండు పార్టీలు ఆయా ఎన్నికల్లో నడిచాయి. ఇదిలా ఉంటే?తాజాగా మాజీ మంత్రి పితాని ఎంపిపి ఎన్నికల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అటు జనసేన?ఇటు టిడిపిలో చర్చకు కారణం అవుతున్నాయి. టిడిపి- జనసేన కలిసి పని చెయ్యడం ఆచంట నియోజవకర్గం నుంచి మొదలైందనేది పితాని కామెంట్. స్థానిక ఎంపిపి ఎన్నికల సందర్భంగా పితాని చేసిన ఈ వ్యాఖ్యలు కొత్త చర్చలకు వేదికగా మారుతున్నాయి. బిజెపితో ప్రయాణంపై జనసేన అసంతృప్తిలో ఉంది. బిజెపితో ప్రయాణం వల్ల నష్టం తప్ప లాభం ఉండదని ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు గట్టిగా నమ్ముతున్నారు. మరోవైపు జనసేన నమ్మకమైన మిత్ర పక్షం కాదని బిజెపి లోను అనుమానాలు ఉన్నాయి. పైకి రాష్ట్ర స్థాయి నేతలు కలుస్తున్నా?. ఈ రెండేళ్ల కాలంలో రెండు పార్టీల కార్యకర్తలు మాత్రం కలవ లేదు. మరోవైపు పవన్ కళ్యాన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు టిడిపితో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. ఇదే సమయంలో టిడిపి కూడా పవన్ అండ కోరుకుంటోంది. పవన్ పై గతంలో సిఎం జగన్ చేసిన విమర్శలను నాడు టిడిపి ఖండించింది. తద్వారా పవన్ తమకు ఎప్పుడూ మిత్రుడే అని చెప్పే ప్రయత్నంలో టిడిపి మొదటి నుంచి ఉంది. ప్రభుత్వంపై విమర్శల్లో భాగంగా బిజెపి అగ్రనేతలు ప్రతి సందర్భంలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ప్రస్తావిస్తూ వస్తుంటారు. అయితే ఈ విషయంలో పవన్ మాత్రం గత ప్రభుత్వ పనులు, వైఫల్యాలను ఎక్కడా పెద్దగా చెప్పింది కూడా లేదు. పేరుకు రాష్ట్ర స్థాయిలో బిజెపి- జనసేన మిత్ర పక్షాలుగా ఉన్నా?..కొద్దినెలలుగా టిడిపి- జనసేన మద్య గ్రామ స్థాయిలో సంబంధాలు నెలకొంటున్నాయి. జనసేనతో కలిసి వెళ్లాలని టిడిపి నేతల్లో కూడా బలంగా ఉంది. అయితే ఇప్పటికే బిజెపితో ఉన్న పవన్ బయటకు వస్తే తప్ప అది సాధ్యం కాదు. బిజెపి మళ్లీ టిడిపితో కలిసే ప్రసక్తే లేదని కమలనాథులు పదే పదే చెపుతున్నారు. చంద్రబాబు ను నిత్యం తిట్టడం ద్వారా మాకు సైకిల్ పార్టీ ప్రత్యర్థే తప్ప స్నేహం ఉండదని చాటే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో అటు బిజెపి తమతో కలిసి వచ్చినా రాకున్నా, పవన్ కలిసి రావాలని కోరుకుంటోంది సైకిల్ పార్టీ. టిడిపిలోని మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల నుంచి?.కింది స్థాయి క్యాడర్ వరకు?పవన్ వస్తే బాగుంటుందనే గట్టి అభిప్రాయంతో ఉన్నారట.

## ఇద్దరి మధ్య సయోధ్య కుదిరింది

విజయనగరం, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో విడిపోవడం కలవడం అన్నది కూడా వ్యూహమే. అంతిమ లక్ష్యం వారు కోరుకున్నది జరగాలన్నదే. అందుకోసం ఏమైనా చేస్తారు. ఇక ఉత్తరాంధ్రాలో చూసుకుంటే విజయనగరం జిల్లాలో మంత్రి బొత్స సత్యనారాయణకు, ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామికి మధ్య పచ్చగడ్డి వేయకుండానే మండుతుందని అందరికీ తెలిసిందే. ఇద్దరికీ ఒక్కరే గురువు. ఆయనే దివంగత సాంబశివరాజు. అక్కడ ఓనమాలు నేర్చిన ఈ ఇద్దరూ రాజకీయంగా కాంగ్రెస్ లోనే పాఠాలు చదివారు. కాలం, క్యాస్టు కలసి వచ్చి బొత్స ఉన్నతమైన పదవులు అధిరోహించారు. కులమే అడ్డుగా నిలిచి కోలగట్ల కేవలం ఎమ్మెల్యేగానే ఉండిపోయారు. ఇదిలా ఉంటే కోలగట్ల వీరభద్రస్వామి మూడు దశాబ్దాలుగా ఉంటూ పలుమార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినా ఓడిపోయారు. ఆయన కాంగ్రెస్ లో ఉన్నా వైసీపీలో చేరినా కూడా వెనక ఉండి వెన్నుపోట్లు పొడిచింది మాత్రం బొత్స వర్గం అంటారు. అలా బొత్స అంటే కోలగట్ల వర్గం నిప్పులు చెరుగుతుంది. నిజానికి కోలగట్ల వీరభద్రస్వామి అంటే జగన్ కి ఇష్టం. అంతకు ముందు వైఎస్సార్ కి ఆయన ప్రీతిపాత్రుడే. కానీ ఆయనకు ఏ పదవి ఇచ్చినా బొత్సకు గిట్టదు కాబట్టి అలాగే ఖాళీగా ఉంచేశారు. జగన్ ఆయన్ని ఎమ్మెల్సీ చేసి ఎమ్మెల్యేగా కూడా అవకాశం ఇచ్చారు. ఇక మంత్రి కోరిక మాత్రం ఇప్పటికీ తీరలేదు. ఇక విజయనగరం మేయర్ పదవిని తన కూతురు శ్రావణికి ఇప్పించుకుని తన రాజకీయ వారసురాలిగా చూసుకుందామనుకున్న కోలగట్ల వీరభద్రస్వామి కోరిక తీరలేదు. మేయర్ సీటుకు రిజర్వేషన్ తెచ్చి కోలగట్ల ఆశలు బొత్స వర్గం కాకుండా చేసిందని కూడా గుర్రు ఉంది. ఇవన్నీ ఇలా ఉంటే ఇపుడు ఈ ఇద్దరు నేతల్లో కలసిపోయారని టాక్ నడుస్తోంది. దానికి ఇద్దరికీ ఉన్న కొన్ని మైనస్ పాయింట్లేనని అంటున్నారు. బొత్స ప్రభ మెల్లగా తగ్గుతోంది. జగన్ టేబిల్ మీద బొత్స వర్గం చేస్తున్న ఆగడాల జాబితా ఉందని అంటున్నారు. దానికి తోడు బోత్స హై హ్యాండ్ మెంటాలిటీ కూడా జగన్ దృష్టిలో ఉందని అంటున్నారు. ఈ పరిణామాలతో బొత్స కాస్తా తగ్గారని చెబుతున్నారు. జిల్లాలో వర్గాలు లేకుండా అందరినీ కలుపుకుని పోవాలనుకుంటున్నారని చెబుతున్నారు. ఇక నిన్నటి వరకూ ఇద్దరూ శత్రువులుగా ఉండేవారు, విడివిడిగా రాజకీయం చేసేవారు. కానీ ఇపుడు మాత్రం కలివిడిగా సందడి చేస్తున్నారు. ఇద్దరూ ఒకే మాట అంటున్నారు. కలసిమెలసి ఉండాలనుకుంటున్నారుట. ఇది నిజంగా ఆశ్చర్యపోయే నిర్ణయమే. బొత్స కోలగట్ల వీరభద్రస్వామి కలవరు అని డిసైడ్ అయిన వారు కూడా ఆసక్తిగా ఈ పరిణామాలను చూస్తున్నారుట. ఇక కోలగట్ల వీరభద్రస్వామి రాజకీయంగా వచ్చే ఎన్నికల నుంచి రిటైర్ అవుదామనుకుంటున్నారు. తన వారసులను రంగంలోకి దించాలనుకుంటున్నారు. బొత్స కూడా తన రాజకీయ హవాకు బ్రేకులు పడుతున్నాయని గ్రహించి పాత స్నేహానికి బాటలు వేశారని చెబుతున్నారు. ఇక మరో వైపు చూసుకుంటే జగన్ నుంచి వచ్చిన సూచనల మేరకే ఇద్దరూ జిల్లాలో ఒక్కటిగా ఉంటున్నారని అంటున్నారు. ఈ పరిణామం వల్ల వైసీపీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని అంటున్నారు. మొత్తానికి కోలగట్ల వీరభద్రస్వామికి మరో ఏడాదిలో మంత్రి పదవి దక్కుతుందా అన్న చర్చ కూడా నడుస్తోందిట.

## పర్యాటక రంగం మళ్లీ ఊపు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, (న్యూస్ పల్స్)కరోనా కారణంగా పడకేసిన పర్యాటక రంగం మళ్లీ ఊపందుకుంది. సుమారు ఐదున్నర నెలల పాటు మూతపడిన పర్యాటక కేంద్రాలు కళకళలాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల పునఃప్రారంభానికి ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ ఇళ్లకే పరిమితమైన ప్రకృతి ప్రేమికులు.. ఇప్పుడు సందర్శన స్థలాల్లో విహరించేందుకు అడుగులు వేస్తున్నారు. పర్యాటక ప్రాంతాలతో, సహజ సిద్ధమైన అందాలతో భాసిల్లుతున్న విశాఖ జిల్లాకు వివిధ ప్రాంతాల నుంచి సందర్శకుల తాకిడి క్రమంగా పెరుగుతోంది. కరోనాకు పూర్వం జిల్లాలో నెలకు సుమారు 15 నుంచి 18 లక్షల మంది పర్యాటకులు వచ్చేవారు. కోవిడ్?19 కారణంగా లాక్‌డౌన్ విధించడంతో సందర్శకుల సంఖ్య సున్నాకు పడిపోయింది. 2019 జనవరి నుంచి జూలై వరకూ 1,57, 86,500 మంది పర్యాటకులు జిల్లాను సందర్శించగా.. ఈ ఏడాది మార్చి 21 వరకూ 26,71,579 మంది మాత్రమే సందర్శించారు. జూలై వరకు లాక్‌డౌన్ ఉండటంతో ఒక్క పర్యాటకుడు కూడా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లలేదు. అదే విధంగా.. 2019 ఆగస్టులో 19,43,392 మంది రాగా.. ఈ ఏడాది ఆగస్టులో కేవ లం లక్ష మంది మాత్రమే సందర్శకులు వచ్చారు. లాక్‌డౌన్ సడలింపుల నేపథ్యంలో ఈ సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆంధ్రా ఊటీ అరకు ప్రాంతానికి సందర్శకుల తాకిడి పెరుగుతోంది. ఇన్నాళ్లూ టూరిస్టులు లేక బోసిపోయిన మన్యం.. ఇప్పుడు వారి రాకతో కళకళలాడుతోంది. ఇప్పుడిప్పుడే పర్యాటకానికి అనుమతులు లభించడంతో అక్టోబర్‌నాటి కల్లా.. పర్యాటకం పుంజుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. అరకు, పాడేరు, బొర్రా గుహలు మొదలైన ప్రాంతాలను రోజుకు 200 మంది సందర్శిస్తున్నారు. వారాంతాల్లో మాత్రం ఈ సంఖ్య 5 రెట్లకు పెరిగి వెయ్యి మంది వరకు వస్తున్నారు. అయితే గతేడాది మాత్రం ఏజెన్సీకు రోజుకు 1000 నుంచి 1500 మందికి పైగా రాగా.. వారాంతాల్లో 3 వేలకు పైగా మన్యం అందాలు చూసేందుకు పర్యాటకులు

వచ్చేవారు. ఐదున్నర నెలల తరువాత వీఎంఆర్‌డీఏ ఆధీనంలో ఉన్న పార్కులు, మ్యూజియాలు, సందర్శన కేంద్రాలు తెరుచుకున్నాయి. కైలాసగిరి, వైఎస్సార్ సెంట్రల్ పార్కు, తెన్నేటి పార్కులతో పాటు అన్నింటినీ పునఃప్రారంభించడంతో సందర్శకులతో కిటకిటలాడుతున్నాయి. తీర ప్రాంతాల్లో జనసందడి నెలకొంటుంది. బీచ్ ఒడ్డున సేదతీరుతూ ఆస్వాదిస్తున్నారు. జిల్లాకు వస్తున్న పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆర్కే బీచ్, ఏజెన్సీలు కళకళలాడుతున్నాయి. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతి పర్యాటక కేంద్రం వద్ద పూర్తి రక్షణాత్మక చర్యలు చేపడుతున్నాం. ఎప్పటికప్పుడు శానిటైజ్ చేస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా సందర్శకులకు అనుమతి లేకపోవడంతో నెమ్మదిగా పుంజుకుంటోంది. దసరా నాటికి పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

## అభివృద్ధి..ఎక్కడా...


రాజమండ్రి, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)గన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఇది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారింది. ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమలో పార్టీ బలహీనమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. రెండు ప్రాంతాల్లో ఓటు బ్యాంకు దెబ్బతినందన్న అనుమానాలు బయలుదేరాయి. అందుకోసమే చంద్రబాబు రెండు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కర్నూలుకు న్యాయరాజధాని, విశాఖకు పరిపాలన రాజధానిని తీసుకొస్తామని జగన్ ప్రకటించిన తర్వాత టీడీపీ ఆ ప్రాంతాల్లో రాజకీయంగా ఇబ్బంది ఎదుర్కొంది. అందుకే ప్రాంతాల వారీగా అభివృద్ధి, సాగునీటి సమస్యలపై ఆందోళన చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ బాధ్యతను ఆ పార్టీ నేతలకే అప్పగించారు. ప్రాజెక్టుల వారీగా ఆందోళనలు చేపట్టి టీడీపీ ఆ ప్రాంతాల్లో చెక్కు చెదరకుండా ఉండే ప్రణాళికను చంద్రబాబు రచించారు. ఉత్తరాంధ్రలో గత రెండున్నరేళ్లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదని, దీంతో పాటు ప్రాజెక్టులను కూడా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని టీడీపీ ఆరోపిస్తుంది. ఇందుకు కార్యాచరణను ప్రకటించింది. ప్రాజెక్టుల వారీగా, జిల్లాల వారీగా ఆందోళనలను చేపట్టాలని నిర్ణయించింది. ఉత్తరాంధ్రకు వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచుతామని టీడీపీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఇదే మాదిరిగా రాయలసీమలోనూ ప్రాజెక్టుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని టీడీపీ చెబుతోంది. సీమ నేతలు ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా టీడీపీ నేతలు పర్యటనలు చేసి జగన్ ప్రభుత్వంపై దండెత్తడానికి సిద్ధమయ్యారు. మొత్తం మీద చంద్రబాబు మూడు రాజధానుల ఎఫెక్ట్ నుంచి పార్టీని బయటపడేసేందుకు స్థానిక సమస్యలను ఆధారంగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. సెకండ్ లీడర్స్ కు ఎర తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు క్లిష్ట సమయం. రాజకీయంగా ఆయన గతంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని అధిగమించడం అంత సులువు కాదు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు కోల్పోయిన ఓటు బ్యాంకును కూడా తిరిగి పార్టీ వైపు మళ్లించాలి. ఇవన్నీ చంద్రబాబుకు ముందున్న టాస్క్ లే. తొలుత నాయకులను, క్యాడర్ ను యాక్టివ్ చేయాలి. తర్వాత ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టాలి. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు తమ నియోజకవర్గంలో సయితం పార్టీ కోసం ఖర్చు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఆర్థికంగా తాము గత ఎన్నికల్లో నష్టపోయామని చెప్పి తప్పించు కుంటున్నారు. అనేక నియోజకవర్గాల నుంచి ద్వితీయ శ్రేణి నేతలు తమను పట్టించుకోవడం లేదని నేరుగా కేంద్ర కార్యాలయానికి ఫిర్యాదు చేస్తున్నారు. ప్రధానంగా రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లా నుంచి ఈ ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. ఇటీవల పరిషత్ ఎన్నికలను చంద్రబాబు బహిష్కరించినా వైసీపీ సాధించిన ఫలితాల ప్రభావం పార్టీ పై పడిందనే ఖచ్చితంగా చెప్పాలి. ద్వితీయ శ్రేణి నేతలను మాజీ ఎమ్మెల్యేలు పట్టించుకోక పోతుండటంతో వారు వైసీపీ వైపు చూస్తున్నారు. వైసీపీ నేతలు కూడా వారికి కండువా కప్పేందుకు సిద్ధమయ్యారు. ప్రధాన నేతలకన్నా ద్వితయ శ్రేణి నేతలను పార్టీలోకి తీసుకురావాలని జగన్ ఆ పార్టీ నేతలకు ఆదేశాలివ్వడంతో వారిని కాపాడుకునే ప్రయత్నం చంద్రబాబు చేయాల్సి ఉంది. కేవలం స్థానిక నాయకత్వంపై ఆధారపడితే సరిపోదంటున్నారు. ఇప్పటికే మాజీలు అయిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాన్ని వదిలేసి వ్యాపారాలను చూసుకుంటున్నారు. అలా కాకుండా ముఖ్యమైన ద్వితయ శ్రేణి నేతలతో చంద్రబాబు జిల్లాల వారీగా సమావేశాలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఇన్‌ఛార్జులతో కాకుండా నేరుగా వారితో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకోవాలని భావిస్తున్నారు.

## అక్రమాల పుట్టగా రిజిస్ట్రేషన్ శాఖ

విశాఖపట్టణం, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)రిజిస్ట్రేషన్ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు బయటకొస్తున్నాయి.. ఈ శాఖలో కొందరి ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. 2018-19 సంత్సరానికి ముందు జరిగిన రిజిస్ట్రేషన్లలో ఏది ముట్టుకున్నా.. దాని వెనుక ఏదో ఒక అక్రమం బయటపడుతోంది. మొన్నటి వరకు నకిలీ చలానాలు వ్యవహారం దుమారం రేపితే.. ఇప్పుడు ఏకంగా చలనాలే లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు బయట పడింది. ప్రజల సౌకర్యాల కోసం సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు చేయాలి.. ఇదీ ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేసేందుకు తీసుకున్న ప్రయత్నాలు. అయితే కొందరు అవినీతి అధికారులు మాత్రం దొరికినంత దోచుకో అనే తరహాలో ముందుకు సాగుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అనంతపురం జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ. జిల్లాలో కొన్ని రిజిస్ట్రేషన్ శాఖల్లో జరిగిన అక్రమాలు చూస్తే కళ్లు బైర్లు కమ్మక మానవు. నిషేధిత భూములకు రిజిస్ట్రేషన్ల దగ్గర మొదలై.. నకిలీ చలానాలు సృష్టించడం.. అసలు చలానాలే లేకుండా రిజిస్ట్రేషన్లు చేసేంత బరి తెగింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల అధికారులు చేస్తున్న తనిఖీల్లో విస్తూపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. 2018లో సీఎస్ఎంఎస్ విధానం అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి జరిగిన రిజిస్ట్రేషన్ల లావాదేవీలు, వాటి చలాన్లపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు చేయగా? ఇప్పటివరకు ఆరు డాక్యుమెంట్లకు సంబంధించి 16 నకిలీ చలానాల ద్వారా 2.96 లక్షలను పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. మరో 38 దస్తావేజుల రిజిస్ట్రేషన్ కోసం వివిధ పద్దుల కింద 107 చలానాలపై సొమ్ము చెల్లించారు. సీఎఫ్ఎంఎస్ లో సాంకేతిక లోపం కారణంగా ఈ సొమ్ము ప్రభుత్వ ఖాతాకు జమకాలేదు. దీనిపై ప్రాథమికంగా పరిశీలించకుండానే దస్తావేజుల రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేశారు. 2018-19కి సంబంధించి 21.29 లక్షల సొమ్ము ప్రభుత్వ ఖాతాకు చేరలేదని గుర్తించారు అధికారులు. గతంలో కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసిన సబ్ రిజిస్ట్రార్ నాసిర్ ను విచారిస్తున్నారు. ప్రస్తుతం ఆయన చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్నట్లు సమాచారం. అప్పట్లో సబ్ రిజిస్ట్రార్ సెలవుపై వెళ్లటంతో ఇన్ ఛార్జిగా పనిచేసిన జానియర్ అసిస్టెంట్ హరీష్ కూడా నకిలీ చలానాల ఆధారంగా 4 దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేశారని అధికారుల తనిఖీల్లో తేలింది. మూడేళ్ల డాక్యుమెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిషేధిత భూములకు, ప్రభుత్వ భూములకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కూడా విచారణ సాగుతున్నట్టు సమాచారం.

## ఏపీ కార్ల్ మహర్దశ

కడప, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ ఏపీ కార్ల్‌కు మహర్దశ పట్టనుంది. పశు సంపద, పాల ఉత్పత్తుల్ని పెంచడంతోపాటు అందుకు అవసరమైన పరిశోధనలు చేపట్టే లక్ష్యంతో వైఎస్సార్ జిల్లా పులివెందుల సమీపంలోని పెద్ద రంగాపురంలో దీనిని నెలకొల్పారు. మహానేత మరణానంతరం ఇది నిరాదరణకు గురైంది. దాదాపు రూ.300 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు దాదాపు పదేళ్లపాటు పూర్తిగా పక్కన పెట్టేశాయి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత పశు సంపద, పాల ఉత్పత్తుల పెంపుదల, వీటికి సంబంధించిన పరిశోధనలు చేపట్టేందుకు ఏపీ కార్ల్‌పై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ఇకపై రాష్ట్రంలోనే పశు వ్యాధుల నివారణ వాక్సిన్ తయారు చేసే విధంగా హైదరాబాద్‌కు చెందిన ఐజీవై ఇమ్యూనోలాజిక్స్ ఇండియా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయకుదుర్చుకుంది. పీపీపీ విధానంలో కుదుర్చుకున్న ఈ ఒప్పందం ప్రకారం వచ్చే ఏడాది జూలై నుంచి అన్ని రకాల పశు వ్యాక్సిన్ల తయారీ ఇక్కడ ప్రారంభమవుతుంది. ఇందుకోసం ఐజీవై సంస్థ దాదాపు రూ.50 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 100 మంది నిపుణులు, సిబ్బందికి ఇక్కడ ఉపాధి




లభించనుంది. ఇక్కడే వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక కళాశాలలను కూడా ఈ ఏడాది ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కోవిడ్?19 నేపథ్యంలో విద్యాసంవత్సరం ప్రారంభం కాకపోవడంతో ఈ కాలేజీల్లో అడ్మిషన్లు ఇంకా ప్రారంభం కాలేదు. రాష్ట్రంలో అరటి సాగు విస్తీర్ణం రాయలసీమ ప్రాంతంలోనే అధికంగా ఉండటంతో ఈ ప్రాంగణంలోనే 70 ఎకరాల విస్తీర్ణంలో అరటి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. తిరుపతిలోని వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పుంగనూరు జాతి ఆవుల అభివృద్ధికి ఈ ప్రాంగణంలోనే పరిశోధనా కేంద్రం ఏర్పాటు కానుంది. ఇందుకోసం రూ.18 కోట్లు వెచ్చిస్తారు. 2021 నాటికి ఏపీ కార్ల్‌లో ఈ సంస్థలన్నీ కార్యకలాపాలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోంది

## ఆనం..ఒంటరి

నెల్లూరు, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)ఆనం రామనారాయణరెడ్డి ఇప్పుడు పార్టీలో ఒంటరయి పోయారు. ఆయనకు వెంకటగిరి నియోజకవర్గంలోనే పార్టీపై పట్టు లేకుండా పోయింది. అయినా భరిస్తూ వస్తున్నారు. వచ్చే మంత్రి వర్గ విస్తరణలో తనకు ఖచ్చితంగా పదవి లభిస్తుందని ఆనం రామనారాయణరెడ్డి ఆశలు పెట్టుకున్నారు. అయితే అది నెరవేరేలా కన్పించడం లేదు. పార్టీని వీడదామన్నా అవతల టీడీపీ పరిస్థి?తి ఏమాత్రం బాగా లేదు. దీంతో ఆయన డైలమాలో ఉన్నారు. ఆనం రామనారాయణరెడ్డి సీనియర్ నేత. ఆయన టీడీపీలో నుంచి వైసీపీలోకి 2019 ఎన్నికలకు ముందు వచ్చారు. అయినా జగన్ ఆయనకు వెంకటగిరి టిక్కెట్ ఇచ్చారు. ఆత్మకూరు ఆశించినా అక్కడ మేకపాటి గౌతంరెడ్డి ఉండటతో ఆనంను వెంకటగిరి షిఫ్ట్ చేశారు. అక్కడ ఉన్న నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డిని కాదని ఆనంకు చోటు ఇచ్చారు. గెలిచిన తర్వాత ఆనం దృష్టంతా నెల్లూరు, ఆత్మకూరుపైనే ఉంది. వెంకటగిరి రాజకీయాల్లో పెద్దగా కన్పించడం లేదు. వెంకటగిరిలో అధికారులు సయితం తనకు సహకరించడం లేదని ఆనం రామనారాయణరెడ్డి అనేక సార్లు ఆరోపించారు. అధికారులపై నేరుగా మండిపడ్డారు కూడా. అయితే అక్కడ ఆనం కన్నా ఇతర వైసీపీ నేతలకే అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో విసిగిపోయిన ఆనం రామనారాయణరెడ్డి అటు వైపు చూడటమే మానుకున్నారు. ఆయన మొన్నటి వరకూ మంత్రి పదవి దక్కకపోతే తిరిగి టీడీపీలోకి వెళ్లాలని యోచన చేశారంటారు. టీడీపీలోకి వెళితే ఆనం రామనారాయణరెడ్డి కి ఆత్మకూరు టిక్కెట్ గ్యారంటీ. అయితే ఇప్పుడు టీడీపీ పరిస్థితి ఏమాత్రం బాగా లేదు. నాయకత్వ సమస్య బాగా ఉంది. దీంతో ఆయన పునరాలోచనలో పడ్డారని తెలిసింది. తాను వైసీపీలోనే ఉండటం మంచిదని భావిస్తున్నారు. అయితే తన సోదరుడి కుమారుడు రంగమయూర్ రెడ్డికి మాత్రం టీడీపీలో టిక్కెట్ ఇప్పించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. మొత్తం మీద నెల్లూరులో ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికలకు ముందే రాజకీయాలను మొదలుపెట్టారు

# పథకాలు..ఓట్లు ఇస్తాయా... వైసీపీలో ఆసక్తికర చర్చ

ఒంగోలు, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)జకీయ నాయకులు ఎన్ని చేసినా జనాల ఓట్లు దక్కించుకోవడమే వారి అంతిమ లక్ష్యం. ఈ విషయంలో ఎవరికీ భేషజాలు కూడా లేవు. కొందరైతే బయటకే చెప్పేస్తారు. మరి కొందరు నీట్ గా దానికి జనోద్ధరణ అని పేరు పెట్టుకుంటారు. ఇక వైసీపీ విషయానికి వస్తే లక్ష కోట్ల రూపాయలకు పైగా రెండేళ్లుగా వెదజల్లుతూ పథకాల పందేరం చేస్తున్నది కూడా అచ్చంగా ఓట్ల కోసమే. ఎవరెన్ని అనుకున్నా తాము చెప్పింది చేశాం కాబట్టి ఓట్లు వచ్చి తమ బుట్టలో పడతాయని వైసీపీ పెద్దలు ధీమాగా ఉన్నారు. అయితే అదే పార్టీలో ఉన్న గ్రౌండ్ లెవెల్ రియాలిటీ పేరిట నేతలు మాత్రం దీని మీద పెద్ద డౌట్లే పెట్టేస్తున్నారు.ఏపీలో అభివృద్ధి లేదని విపక్షాలు రోజూ విమర్శలు చేస్తాయి. వాటిని వైసీపీ నేతలు కూడా లైట్ తీసుకుంటారు. కానీ ఇపుడు స్వపక్షంలోనే ఈ రకమైన డిమాండ్ వస్తోంది. చేసేందుకు పని లేదు, చేసినా డబ్బులు ఇచ్చే సీన్ లేదు అనుకుంటున్నారు వైసీపీలో నేతలు, వారిని ఆశ్రయించిన కాంట్రాక్టర్లు. తాజాగా విశాఖలో జరిగిన ఒక మీటింగులో కొందరు వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి ముందే అభివృద్ధి పనులు ఏపీలో బాగా పెద్ద ఎత్తున చేయాలని గట్టిగా కోరారుట. ఎంతసేపూ పంచుడేనా. జనాలకు మేము కూడా ఏమీ చెప్పుకోలేకపోతున్నాం, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక ఉత్సవ విగ్రహాల మాదిరిగానే ఉండిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలకు ఓట్లు రాలవు అంటూ వారే చెప్పడం విశేషం.జనాలు ఎపుడూ ఇచ్చిన దానిని కిమ్మనకుండా పుచ్చుకుంటారు. ఎన్నికల వేళ మాత్రం మళ్లీ చేతిలో రెండు వేల నోటు పెట్టాలి. ఇక ఆనాటికి వారికి కొత్త మోజు పుడితే వేరే పార్టీకి కూడా ఓటు వేస్తారు. అపుడు ఈ స్కీములు అన్నీ కూడా ఎవరికీ గుర్తుండవు. గాలిలో కలసిపోతాయని వైసీపీ నేతలే అంటున్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు పది వేల రూపాయలను పసుపు కుంకుమ పేరిట ఇచ్చినా కూడా జనాలు ఓడించిన సంగతికి కూడా వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. అందువల్ల స్కీములను తగ్గించి అయినా అభివృద్ధి చేస్తే రేపటి రోజున చెప్పుకోవడానికి ఒక మాట ఉంటుందని వైసీపీ నేతలు అంటున్నారుట.ఇదిలా ఉంటే జగన్ సర్కార్ ఆటోడ్రైవర్లకు ఏటా పదివేల రూపాయలు ఇస్తోంది. మరి వారి మనోభావాలు ఎలా ఉన్నాయి అని ఆరా తీస్తే ఏపీలోని గతుకుల రోడ్ల మీద ఆటో నడవడంలేదు. దాంతో పదే పదే రిపేర్లు వస్తున్నాయి. ఇక పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. కేంద్రం పెంచితే ఏపీ సర్కార్ కూడా వాటా తీసుకుంటోంది. ఈ నేపధ్యంలో పదివేలు ఏడాదికి ఏ మూల అని అంటున్నారు. ముందు అభివృద్ధి చేసి చూపిస్తే అదే పదివేలు అన్నదే వారి మాటగా ఉంది. వారే కాదు, పంచుడు కార్యక్రమాల ద్వారా బాగా పుచ్చుకుంటున్న వారంతా కూడా రివర్స్ లోనే మాట్లాడుతున్నారుట. ఇవి గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ వైసీపీ నేతలు అంటూ పెద్దల ముందు ఉంచుతున్నారుట. తాము చెబుతున్నామని, కానీ పార్టీ అధినాయకత్వం వినకపోతే రేపటి రోజుల ఫలితాలు అటూ ఇటూ అయినా కోరి చేసుకున్నదే తప్ప ఎవరినీ నిందించాల్సిన పని లేదు అని సొంత పార్టీ వారే అంటున్నారు.

# ఈ నెల 28 నుండి 30 వరకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు డిపార్ట్మెంట్ పరీక్షలు

**- డి ఆర్ ఓ**


**జిల్లాలో రెండు కేంద్రాల్లో 3 రోజులు 7 సెషన్స్ లో పరీక్షల నిర్వహణ**

**- ఏ. పి. పి. ఎస్. సి. ఏ. ఓ.లు**

తిరుపతి, ,సెప్టెంబర్ 27: ఈ నెల 28 నుండి 30 వరకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు జరగనున్న డిపార్ట్మెంట్ పరీక్షల పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యు అధికారి మురళి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్. డి .ఓ. కార్యాలయం లో సచివాలయ ఉద్యోగుల కోసం నిర్వహించనున్న స్పెషల్ డిపార్ట్ మెంట్ పరీక్షల కో- ఆర్డినేషన్ సమావేశం డి. ఆర్. ఓ. అధ్యక్షతన జరగగా ఎ. పి. పి. ఎస్. సి. ఏ ఓ లు అంజన, విజయ నిర్మల , పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిన్టెన్డెంట్లు హాజరయ్యారు. డి. ఆర్. ఓ. మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అనుభవం వున్న అధికారులుగా మీరు ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు, లా అండ్ ఆర్డర్ ను పోలీస్ శాఖ పరీక్షా సమయం లో విధ్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ, అభ్యర్థులకు రవాణా సౌకర్యం ఏర్పాట్లు ఆర్. టి. సి, పరేక్షా కేంద్రాల వద్ద కోవిడ్ నిబంధనలు పాటించేలా మెడికల్ డిపార్ట్ మెంటు, పరీక్షా కేంద్రాలవద్ద తహసిల్దార్లు 144 సెక్షన్ అమలు చూడాలని తెలిపారు. ఎ. పి. పి. ఎస్. సి., ఏ. ఓ. లు మాట్లాడుతూ జిల్లా లోని రెండు కేంద్రాలలో 7 సెషన్స్ లో 5,254 మంది సచివాలయ ఉద్యోగులు డిపార్ట్ మెంట్ పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని, పరీక్షా సమయానికి గంట ముందే నుండే అనుమతిస్తారని 15 నిముషాల ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేస్తారని అభ్యర్థులు హాల్ టికెట్ లో వున్న నిబందనలు పాటించాలని అన్నారు. తిరుపతి కేంద్రంగా ఇ-యాన్ డిజిటల్ , జూపార్క్ వద్ద తేది.28 న 3 సెషన్లు, 29న రెండు సెషన్లు, 30న రెండు సెషన్లులో జరగనున్నాయని, పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28 న ఒక రోజు మాత్రమే ఒక సెషన్లో పరీక్ష వుంటుందని తెలిపారు. 30న జరిగే సర్వేయర్ల పరీక్షలు 161, 162 పేపర్లకు మాత్రమె సైంటిఫిక్ కాలికులేటర్లు అనుమతి ఉంటుందని, మిగిలిన పరీక్షలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని తెలిపారు. ఈ కో- ఆర్డినేషన్ సమావేశం లో సి- సెక్షన్ సూపరిన్టెండెంట్ వాసుదేవన్, పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సెల్ నాగరాజు , ఆర్. టి. సి. డిపో మేనేజర్ విశ్వనాథ్ , ఎస్. పి. డి. సి. ఎల్. ఎ. ఇ లోకనాథ రావు, మెడికల్ డిపార్ట్ మెంట్ సిబ్బంది, డి. టి. లక్ష్మి నారాయణ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిన్టిండెంట్ లు హాజరయ్యారు.

# కులం కార్డునే నమ్ముకున్నపవన్

ఏలూరు, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కల్యాణ? రాజకీయంగా అడుగులు వేయడానికి ఒక మార్గాన్ని అయితే ఎంచుకున్నట్లు కనపడుతుంది. కాపు రిజర్వేషన్లను తిరిగి పవన్ కల్యాణ? తెరమీదకు తెస్తున్నారు. తాజాగా పవన్ కల్యాణ? చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దంపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాపు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన వైసీపీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు మాట్లాడటం లేదని పవన్ కల్యాణ్ ప్రశ్నించడం చూస్తే ఎన్నికల వేళ ఈ అంశాన్ని ప్రధానంగా మార్చాలని నిర్ణయించుకున్నట్లు కన్పిస్తోంది.పవన్ కల్యాణ్ కు బలం, బలహీనత ఆయన



అభిమానులే. అదే సమయంలో కాపు సామాజికవర్గం కూడా ఆయన బలం అని చెప్పుకోవాలి. గతంలో కాపు ముద్ర తనపై పడుతుందన్న అభిప్రాయంతో పవన్ కల్యాణ్ వెనుకంజ వేశారు. కాపు రిజర్వేషన్ల గురించి పెద్దగా పట్టించుకోలేదు. కాపు సామాజికవర్గం సమస్యలను కూడా ఆయన పక్కన పెట్టారు. తనపై ఒక సామాజికవర్గం ముద్రపడితే రాజకీయంగా నష్టం జరుగుతుందని పవన్ కల్యాణ్ భావించారు.కానీ ఇప్పుడు పరిస్థి?తి అర్థమయినట్లుంది. టీడీపీపై కమ్మ సామాజికవర్గం ముద్ర, వైసీపీ రెడ్డి సామాజికవర్గం పార్టీగా ఏపీలో ఉన్నాయి. అయితే ఏపీలో కాపు సామాజికవర్గం ఓటర్లు అత్యధిక శాతం ఉన్నారు. ఇతర సామాజికవర్గం ఓట్ల తో పోలిస్తే కాపులే ఎక్కువ. దీంతో తాను కూడా ఎందుకు తన సామాజికవర్గాన్ని సొంతం చేసుకోకూడదన్న నిర్ణయానికి పవన్ కల్యాణ? వచ్చినట్లే ఉంది. గత ఎన్నికల్లో పవన్ వైఖరి కారణంగానే కాపులు జనసేన వైపు మొగ్గు చూపలేదు. అందుకే పట్టున్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ విజయం దక్కలేదు.ఈ కారణంగా తాను కాపు సామాజికవర్గం నేతగా ముద్ర పడితేనే బెటర్ అని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లుంది. కాపుల్లో ఇమేజ్ ఉన్న నేత కావడం కూడా ఆయనకు ప్లస్ కానుంది. అందుకే కాపు రిజర్వేషన్ల పై ఇక పవన్ కల్యాణ? పోరాడాలని భావిస్తున్నట్లే కనపడుతుంది. అయితే బీజేపీతో కలసి ఉంటే అది సాధ్యం కాదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశం కావడంతో కేంద్రాన్ని ఆయనే ఒప్పించాల్సి ఉంటుంది. మొత్తం మీద పవన్ కల్యాణ్ కాపు కార్డుతో వచ్చే ఎన్నికల్లో వెళ్లేందుకే సిద్ధమయ్యారని ఆయన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది.

# ఏపీలో పీకే ఫీవర్

విజయవాడ, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)వరస విజయాలు సాధించి పెడుతున్న వారెవరినైనా లైట్ గా తీసుకోరు. అలా తీసుకుంటే వాళ్ల ఓటమిని వాళ్లు కొని తెచ్చుకున్నట్లే. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రశాంత్ కిషోర్ విషయంలోనూ అదే జరుగుతుంది. వైసీపీ మరోసారి ప్రశాంత్ కిషోర్ టీం సేవలను వినియోగించుకుంటుందన్న వార్తలు వచ్చాయి. దీనిని టీడీపీ నేతలు, అనుకూల మీడియా లైట్ గా తీసుకుంటున్నట్లు బయటకు చెబుతున్నా పీకే జ్వరం మాత్రం వాళ్లను పట్టుకుందనే చెప్పాలి.ప్రశాంత్ కిషోర్ ట్రాక్ రికార్డ్ చూసిన వారెవరైనా ఆయనను సులువుగా తీసిపారేయరు. ఏపీ నుంచి మొదలు పెడితే ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడు వరకూ ఆయన ప్రాంతాలకు అతీతంగా ప్రాంతీయ పార్టీలకు విజయాన్ని తెచ్చి పెట్టారు. అక్కడి పార్టీ అధినేతల ప్రభావం చాలా వరకూ ఉన్నా ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు పదిశాతమైనా పనిచేసి విజయాలను తెచ్చిపెట్టాయి. ఇప్పుడు అదే ఏపీలోని విపక్ష పార్టీలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మంత్రివర్గ సమావేశంలో ప్రశాంత్ కిషోర్ పేరును ప్రస్తావించా రంటున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రశాంత్ కిషోర్ టీం సేవలను వినియోగించుకుంటామని జగన్ చెప్పారు. దీంతో ప్రశాంత్ కిషోర్ పై మాటల దాడి మొదలయింది. బీహారీ పీకే వ్యూహాలు ఇక్కడ చెల్లవని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తొలగించడం ప్రశాంత్ కిషోర్ కు ఈసారి సాధ్యపడదని టీడీపీ నేతలు చెబుతున్నారు.ప్రశాంత్ కిషోర్ టీం మరోసారి తమకు విజయం సాధించిపెడుతుందని వైసీపీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. ఆయన వ్యూహాల ప్రకారం వెళ్లేందుకే వైసీపీ మరోసారి సిద్ధమయింది. అయితే పీకే టీం సర్వేలు చేసి ఎక్కడ తమకు టిక్కెట్ల విషయంలో అడ్డుపడుతుందోనన్న ఆందోళన కూడా వైసీపీ నేతల్లో కన్పిస్తుంది. మొత్తం మీద ఇటు అధికార పార్టీ వైసీపీలోనూ, విపక్ష టీడీపీలోనూ పీకే ఫీవర్ పట్టుకుందనే చెప్పాలి.

# భారీ వర్షాలు..భీకర గాలులు

విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతం నెహ్రూ నగర్ హనుమాన్ నగర్ ములగాడ కాలనీ గణేష్ నగర్ కొండ వాళ్ల ప్రాంతంలో చెట్లు విరిగాయి. మట్టి పలకలు జారిపడ్డాయి. దాంతో కొండవాలు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో వున్నారు. గులాబ్ తుఫాన్ కారణంగా భారీ వర్షంతో పాటు భీకర గాలులు వీస్తున్నాయి. గాజువాక, పెద గంట్యాడ మండలం 76 వ వార్డు పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది.

# కేంద్ర్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

**ప్రతిపక్ష,వామపక్ష పార్టీలు ధ్వజం..**

**నందికొట్కూరు లో భారత్ బంద్ ప్రశాంతం..**

నందికొట్కూరు. సెప్టెంబర్ 27 ప్రజావ్యతిరేక విధానాలతో దేశాన్ని పరాధీనం చేయతలపోస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఎం,సీపీఐ, తెలుగుదేశం,సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, అఖిల భారత రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. రైతు సాగు చట్టాలు, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో టీడీపీ, వామపక్షాలు, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో భారత్ బంద్ చేపట్టారు.ఈ సందర్భంగా హాజరైన పార్టీలు పట్టణంలోని ప్రధాన రహదారిపై పటేల్ కుడాలిలో ఆందోళన చేపట్టాయి . ఈ సందర్భంగా వామపక్షా,ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి రఘురాం మూర్తి,తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పలుచాని మహేష్ రెడ్డి,సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు రాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు అరుణ్ కుమార్, లు మాట్లాడుతూ బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ప్రజావ్యతిరేకతను ఢిల్లీకి తెలియజేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం తక్షణ అవసరమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, నల్లచట్టాలతో రైతులను అణగదొక్కే యత్నాలకు బీజేపీ ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. ప్రజలు పోరాడి సాధించుకున్న పరిశ్రమలను ప్రైవేటీకరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఢిల్లీలో రైతులు పోరాటాలు చేస్తున్నా మో?డీ ప్రభుత్వం రైతు వ్యతిరేక సాగు చట్టాలను రద్దు చేయకుండా నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో ఇప్పటివరకు 505 మందికిపైగా రైతులు అమరులైనా మో?డీ ప్రభుత్వానికి కనీస స్పందన లేదని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకే మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను తెచ్చిందని అన్నారు. రైతు వ్యతిరేక వ్యవసాయ సాగు నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దుచేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చులు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించి అమలుకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలని, కౌలు రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి కరోనాను సైతం లెక్కచేయకుండా రైతులు పోరాడుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ వారి డిమాండ్లను పరిష్కరించకపోవడం దారుణమన్నా రు. రైతు వ్యతిరేక చట్టాలతో పాటు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చాడన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు రమేష్ బాబు, పక్కీర్ సాహెబ్, గోపాలకృష్ణ,మజీద్ మియ్యా, వేణు,నరసింహా రెడ్డి, కళాకర్,గోపాల్, ,ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి మూర్తుజావలి,విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి, అది,షాకీర్,గణేష్ ,మహిళా సంఘం నాయకులు నూర్జహాన్ బి, జయ,రజిత,బీబీ,మద్దమ్మ,రైతులు,కార్మిక సంఘాల ప్రజలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత్ బంద్

బేతంచెర్ల, సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నాడు భారత్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా బేతంచెర్ల మండలం లో వామపక్షాలు అయినా సి. ఐ. టి. యు, టి.డి.పి పార్టీల ఆధ్వర్యంలో భారత్ బంద్ ను చేపట్టారు. మొదటగా పట్టణంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి. యు జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య , ఈశ్వరయ్య లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకు వచ్చి ప్రజల నటిస్తున్నాడని, విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని వెంటనే వీటిని రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెలుగు ప్రజలు పోరాడి ప్రాణాలకు తెగించి సాధించుకున్నది విశాఖ ఉక్కు అని దాన్ని ప్రైవేటు పరం చేయడం భావ్యం కాదని దీన్ని ఎలాగైనా రక్షించుకుంటాం అన్నారు. కౌలు రైతులకు రక్షణ కోసం చట్టం తేవాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని వారి సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి. ఐ. టి. యు నాయకులు , ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కార్మికులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆర్డీవో పిర్యాదుతో కేసులు నమోదు

**తహశీల్దార్ గీతవాణి, ఆర్ ఐ సిరాజ్ మరియు 11 మంది పై కేసులు**

**భూ మాయగాళ్ల పై జిల్లా కలెక్టర్ ఉక్కుపాదం**



నెల్లూరు సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లా. చిల్లకూరు మండలంలోని అధికారపార్టీ నేతల ప్రోత్సాహంతో పూర్వపు తహశీల్దారు అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో చిల్లకూరు భూఆక్రమణలుపై జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు సమగ్రమైన విచారణ జరిపి తహశీల్దార్ గీతవాణి,ఆర్ ఐ సిరాజ్, కంప్యూటర్ ఆపరేటర్ నవిన్ పై సస్పెన్షన్ వేటు వేశారు. 217 ఎకరాల మాయాజాలం..! భూమి విలువ పెరుగుతున్నకొద్దికొందరునేతలుఅక్రమాలకుపాల్పడుతున్నారు. చిల్లకూరు మండలానికి చెందిన కొందరు వైసిపి నేతల ప్రోత్సాహంతో చిల్లకూరు పూర్వపు తహశీల్దర్ గీత వాణి భూ రికార్డులను మాయంచేసి ఏకంగా బినామీ ల పేరు మిందా రిజిస్ట్రేషన్ కొరకు గూడూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంకు ఆదేశాలు పంపారు. చిల్లకూరు మండల పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. తమ్మినపట్నం గ్రామంలో జిందాల్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో గతంలో భూములు తీసుకొని ప్రాజెక్టు ఏర్పాటు చేయని వాటిని ప్రభుత్వం వెనక్కి తీసుకోడానికి ప్రయత్నాలు చేస్తుంది. భూరికార్డులు తారుమారు చేశారు. డెరెక్టర్ ఆఫ్ పోర్టు పేరుతో ఉన్న భూములను 11 మంది వ్యక్తులు కొనుగోలు చేసినట్లు, భూమి హక్కుపత్రాలను పూర్వపు తహశీల్దారు గీతావాణి సంతకంతోఅనుమతిచ్చింది. సర్వే నెంబర్ 327- 3ఎ2 ? హెచ్ 1 నుండి హెచ్11వరకు11మందిపట్టాదారులుగా, సాగుదారులు రికార్డు సృష్టించారు. డైరెక్టర్ ఆఫ్ పోర్టు పేరుతో సర్వేనెంబర్ 94-3లో మొత్తం 271 ఎకరాలుంది. దీనిని పరిశ్రమలకోసంతీసుకున్నారు. ఇప్పుడు ఇదే భూమిలో 209 ఎకరాలు కొనుగోలు దారులుగా రికార్డు చేశారు. ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వం 2010లో కెనేటా ఫవర్ ప్రాజెక్టుకు ఇచ్చింది. ఇప్పుడు దీనిని జిందాల్‌కు ఇవ్వనున్నారు.నష్టపరిహారం కింద రైతులకు అసైన్‌మెంట్ భూమికి ఎకరానికి రూ.15 లక్షలు ఇచ్చారు. ఇప్పుడు పట్టా భూములను ఎకరానికి రూ.21.70 వేలు ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నారు.దీనినే ఆసరా చేసుకున్నారు. స్థానిక వైసిపి నేతలు , రెవెన్యూ అధికారులు కలిసి పక్కా వ్యూహం రచించారు. 11 మంది నకిలీ రైతులను సృష్టించి, సాగుదారులగా చూపి, మొత్తం రూ.45.35 కోట్లు దోచుకోడానికి పక్కా ప్రణాళిక రచించారు. ఉన్నతాధికారులు స్పందించారు. కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాలతో గూడూరు ఆర్‌డిఓ మురళీ కృష్ణ విచారణ చేపట్టారు.పూర్తి నివేదికకలెక్టర్‌కు సమర్పించారు.ఆన్‌లైన్ రికార్డులు పరిశీలించి తహశీల్దారు,కంప్యూటర్‌ఆపరేటర్ ఒకరిపై ఒకరు చెప్పుకున్నారు.

కోస్టల్ క్యారిడార్ పేరుతో రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తన భూ సేకరణ పూర్తి చేస్తున్నారు.ఇప్పుడు అందరిపై అనుమానాలకు తావిస్తోంది.అక్రమార్కులపై చర్యలు తీసుకుంటే అవినీతికి అడ్డుపడుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. చిల్లకూరు మండలం,తమ్మినపట్నంలో సర్వే నెం.722-పి, 724లో ఓ ప్రభుత్వ ఉద్యోగిపేరుపై ఫోర్జరీ సంతకాలతో మరో 8ఎకరాలు పట్టాలు చేసినట్లు సమాచారం. దీనికి పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు సమాచారం. చిల్లకూరు మండలంలో జరుగుతోన్న భూదందాలోప్రభుత్వ ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు.కలెక్టర్ చర్యలు తీసుకొని సస్పెన్షన్ వేటు వేశారు. భూములు అటు, ఇటు పంపిణీ జరుగుతున్న వేళ అసలైన రైతులు మాభూములు ఇలా అయిపోయాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసులు నమోదుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు చిల్లకూరు మండలం లోని తమ్మినపట్నం లో జరిగిన భూ అక్రమాలు రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు తహశీల్దార్ గీతవాణి,ఆర్ ఐ సిరాజ్, కంప్యూటర్ ఆపరేటర్ నవిన్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని ఆదేశాలు జారీచేశారు. కానీ వారిపై అధికారులు కేసులు నమోదు చేయలేదు.కారణం రెవెన్యూ అసోసియేషన్ వారు తహశీల్దార్ గీతవాణి,ఆర్ ఐ సిరాజ్లను తప్పించి కంప్యూటర్ ఆపరేటర్ నవిన్ పై మొత్తం నెపం నెట్టలని ప్రయత్నాలు మొదలు పెట్టి అన్నీ రికార్డులు సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వ్యవహారాలు మొత్తం కేంద్ర బిందువుగా చిల్లకూరు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువేత్తయి.కంప్యూటర్ ఆపరేటర్ నవిన్ కు ఈ విషయాలు తెలిసి తహశీల్దార్ రవీంద్రబాబు కు ఆర్టీఐ దరఖాస్తు చేసుకున్న అతనికి సమాచారం ఇవ్వడంలేదు అని తెలుస్తుంది.ప్రస్తుత చిల్లకూరు తహశీల్దార్ రవీంద్ర బాబు రెవెన్యూ అసోసియేషన్ సెక్రటరీ గా వుండటం తహశీల్దార్ గీతవాణి ని కాపాడేందుకు విశ్వ ప్రయత్నం చేస్తునట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాలు అన్నీ కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం.

# తుపాను బాధితులకు టీడీపీ నేతలు, కార్యకర్తలు అండగా నిలవాలి

అమరావతి సెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, శాసనసభ ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పత్రికా ప్రకటన విడుదల చేసారు. గులాబ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలవాలి. - ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించాలి. రాష్ట్రంలో గులాబ్ తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తుండంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు తమ వంతు సాయం అందజేయాలి. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడంలో సహాయం అందించాలి. వారికి అన్ని విధాల అండగా నిలవాలి. గులాబ్ తుఫాను ప్రభావంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా అప్రమత్తంగా ఉండాలి. ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించాలని అయన ప్రకటనలో పేర్కొన్నారు.

# కళ్లకుకట్టినట్టు చూపిస్తున్న మీడియా

**కొద్దిపాటి చలనం కూడా లేని అధికారులు**

రాజమండ్రిసెప్టెంబర్ 27, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కొద్దిపాటి వర్షానికి కొన్ని సెంటర్లలో మురికి నీరు వర్షపు నీరు కలిపి ఉంటుంది యేరులై పారుతోంది. కంబాల చెరువు ఆర్యాపురం శ్యామల సెంటర్ విజయ టాకీస్ రైల్వే స్టేషన్ రోడ్డు ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ఉంటారు రహ్మత్ నగర్, ఆవరోడ్ కాకుండా చాలా ఏరియా లు యిలాగే ఉన్నయో ఏ ప్రభుత్వం అయినా ప్రజలు ఇబ్బంది పడకూడదు అని చూస్తూ ఉంటుంది ఈ ప్రభుత్వం మాత్రం ఇబ్బంది మాత్రమే చూస్తుంది. కాలువలు నిండినప్పుడు అధికారులు మొత్తం చె త్త అంత పైకి రావడం తో ఈజీగా తీసి ఉపయోగం మాత్రమే చూస్తూ ఉంటారు తీసిన తర్వాత కాలవ మీద ఉన్న రాళ్ళు ఉన్నా లేకపోయినా పట్టించుకోరు. అధికారులు. వేస్తారని దుకాణదారులు చూస్తారు. వ్యాపారస్తులు వేసుకుంటారని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మహా పుణ్యక్షేత్రం కలిగిన ఏరియాలు ఇలా ఉంటే లేని వాటి పరిస్థితి ఏంటి? వర్షపు నీరు చేరుకుని కాలవలు రోడ్లు లేకపోవడంతో ఆ మురుకు నీటిలో పాల ఎక్కడుందో రోడ్డు ఎక్కడుందో తెలియదు స్థానిక ప్రజలు ఇబ్బందికి గురి అవుతూ ఉంటారు వెంటనే కాలవలు రోడ్లు మరమ్మతులు చేపట్టాలని నగర ప్రజలు , ఆట అంటూ ఉంటుంది గవర్నమెంట్ మీరు చేసిన అభివృద్ధి ఇదేనా ఇకనైనా తక్షణమే ఇటువంటి ఏరియా లో ఎన్ని ఉన్నాయో అన్నిటి మీద దృష్టిపెట్టి తక్షణమే ప్రజలు ఇబ్బందులు తెలుసుకోవాలని ఈ విషయంపై నగర ప్రజలు వాపోతున్నారు

# సెప్టెంబరు 28న రెండో విడత అఖండ బాలకాండ పారాయణం

తిరుమల, మా ప్రతినిధి సెప్టెంబర్, 27, కరోనా వైరస్ నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సెప్టెంబరు 28వ తేదీ మంగళవారం రెండో విడత అఖండ బాలకాండ పారాయణం జరుగనుంది. నాదనీరాజనం వేదికపై ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. బాలకాండలోని 3 నుండి 7 సర్గల వరకు గల 142 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్.వి. వేద విజ్ఞాన పీఠం, ఎస్.వి. వేద విశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు, టిటిడి సంభావన పండితులు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాల అధికారులు, పండితులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా శ్రీవారి భక్తులు తమ ఇళ్లలోనే ఈ పారాయణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది. కాగా, కరోనా వైరస్ నశించాలని కోరుతూ 2020, జూన్ 11న సుందరకాండ పారాయణం ప్రారంభమైంది. 2021 జులై 24 వరకు ఈ కార్యక్రమం కొనసాగింది.

# కడపలో భారత్ బంద్

కడప సెప్టెంబర్27 కడప నగరంలో సోమవారం రైతు కార్మిక, పార్టీ, ప్రజాసంఘాలు, విద్యార్థి యువజన మహిళా సంఘాల నేతృత్వంలో బందు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలెంపల్లె వద్ద నుండి కోటి రెడ్డి సర్కిల్ వరకు రైతులు ట్రాక్టరు లో మోడీ దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొని వచ్చి కోటిరెడ్డి కూడలి వద్ద కూరగాయలు రోడ్డుపై పారబోసి మోడీ అంబానీ ఆదాని మూడు తలల దిష్టి అమ్మను దగ్ధం చేయడం జరిగింది. దిష్టి బొమ్మ దగ్ధం చేయడాన్ని అడ్డుకునేందుకు పోలీసులు రైతు సంఘం నాయకులపై దాడికి యత్నించారు,

## నకిలీ కరెన్సీ తయారుచేస్తున్న ముఠా అరెస్ట్

తుగ్గలి సెప్టెంబర్ 27, ( విభారె).: నకిలీ కరెన్సీ తయారుచేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణ రెడ్డి మరియు జొన్నగిరి ఎస్.ఐ రామాంజనేయులు తెలియజేశారు. రూరల్ సీఐ అందించిన సమాచారం మేరకు షేక్ నూర్ భాషా, ఖాజా, ఖాసీం అనే ముగ్గురు గుంతకల్ టౌన్ అనంతపూర్ జిల్లా కు చెందిన ముగ్గురు వ్యక్తులు నకిలీ కరెన్సీ ను ఎలా తయారు చేయాలో యుట్యూబు లో చూసి నేర్చుకొని, అనంతరం దానికి అవసరమైన స్కానర్ తో పాటు వుండె ప్రింటర్ మరియు పేపర్ ను గుంతకల్ టౌన్ లో షాప్ లలో కొనుగోలు చేసి సదరు ప్రింటర్ తో ఒరిజినల్ వంద రూపాయల నోట్స్ ను జిరాక్స్ చేసి వాటిని మామూలు వంద రూపాయల నోట్లుగా కట్ చేసి వాటిని గుంతకల్ పరిసర ప్రాంతాలలో మరియు జొన్నగిరి పరిసర ప్రాంతాలలో కిరాణా మరియు చికెన్ షాప్ లలో సదరు జిరాక్స్ వంద రూపాయలను మార్పిడి చేస్తూ జీవనం



కొనసాగిస్తున్నారు. రోజు మాదిరిగానే సోమవారం రోజున ఉదయం పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు జొన్నగిరి బస్ స్టాప్ వద్ద ఉండగా వారిని రాబడిన సమాచారము మేరకు పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణ రెడ్డి, జొన్నగిరి ఎస్.ఐ రామాంజనేయులు మరియు వారి సిబ్బంది సహాయముతో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 27 నకిలీ 100 రూపాయల నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలియజేశారు. నోట్ల తయారీకి ఉపయోగించిన ప్రింటర్ మరియు ఇతర సామగ్రి ను స్వాదీనపరుచుకొని నిందితులను అరెస్టు చేసి రీమాండ్ కు పంపినట్లు సీఐ రామకృష్ణారెడ్డి మరియు ఎస్సై రామాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం

### సీపీఐ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్

నంద్యాల సెప్టెంబర్ 27, ( విభారె).: సోమవారం నాడు నంద్యాల పట్టణంలో వివిధ రకాల వామపక్ష పార్టీల నాయకులు వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు భారత్ బంద్ ను విజయవంతం చేసారు. నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడుగడునా అడ్డుకుంటాం అన్నారు. విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని మన రాష్ట్ర యమ్ పీలు ప్రధాని నరేంద్ర మోదీని



కలిసే దమ్ములేదా అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మోడీ వరుసగా అమ్ముతుంటే అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలకు పట్టదా అని అన్నారు. గ్యాస్ ధర పెంపు పెట్రోలు డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు . రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత్ బంద్ కు వామపక్ష పార్టీలు వివిధ రకాల ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో . ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప, సీపీఐ నంద్యాల నియోజకవర్గ పట్టణ కార్యదర్శులు బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్. ఏఐటీయూసీ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఎఐకెయ స్ కార్యదర్శి సోమన్న, బికె యమ్ యు కార్యదర్శి సుబ్బారాయుడు, సీపీఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి షరీఫ్ బాషా, ఏఐయస్ ఫ్ జిల్లా అధ్యక్షుడు ధనుంజయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు హరికృష్ణ, సీపీఐ నాయకులు అజీస్ బాస్క్, కరిముల్ల మరియు సీపీఐ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు క్షమాపణలు చెప్పాలి




యు టి ఎఫ్ డిమాండ్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 27, ( విభారె) పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇల్లా వెంకటేశ్వరరావు (ఐ వి) పై అధికార పార్టీ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తన ఇష్టారాజ్యంగా మాట్లాడి అవమానించడం తగదని వెంటనే క్షమాపణ చెప్పాలని యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి యన్.నాగమణి, జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక యు టి ఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఐ వి పై ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు లు 5గురు ఏమి చేయగలరు అని అహంకారపూరితంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతున్నాడు ఈ 5గురి వెంటనే లక్షాలది మంది ఉద్యోగు, ఉపాధ్యాయులు , విద్యార్థి యువజనులు వున్నారనే విషయాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలనీ, సమావేశంలో సమస్యలపై మాట్లాడితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇవ్వాల్సిన ప్రజాప్రతినిధులు అసహనంగా మాట్లాడటం ఆందోళన కలిగిస్తుందనిఎమ్మెల్యే విష్ణుకు దమ్ము ధైర్యం ఉంటే ఉద్యోగ సంఘాలకు పాదయాత్ర ముందు జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలను సిపిఎస్ రద్దు, సకాలంలో పిఆర్సి అమలు, డిఏ బకాయిల చెల్లింపు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాలుగా ఉద్యమకారుడు గా ఉన్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావును తులనాడటం సిగ్గుచేటన్నారు. మడమ తిప్పను మాట తప్పను అనే పదాలు బాగున్నాయి కానీ ఆచరణలో పెట్టి నిరూపించుకోవాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు కు సూచించారు. ఇప్పటికైన మల్లాది విష్ణు మేల్కోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లారి నాగరాజు, దావీదు, రాఘవేంద్ర, శ్రీదేవి, చంద్రకళ, కౌలన్న, దేవపాల్, రామాంజనేయులు, చిన్నయల్లప్ప, లక్ష్మన్న, రాజు, గురుస్వామి, రవికుమార్, ప్రసాద్ చంద్రపాల్, బాబు, హానీఫ్ మరియు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## భారత్ బంద్ ఆదోనిలో విజయవంతం..




ఆదోని సెప్టెంబర్ 27, ( విభారె) –కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో బందు విజయవంతంగా సాగింది బందులో బీజేపీ పార్టీ మినహా అధికార పార్టీ ఎఇఃజూ ప్రతిపక్ష పార్టీ టీడీపీ వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, పార్టీలు బందుల పాల్గొన్నారు.. బందులో భాగంగానే ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం కావడం మరి ఆదోని లో ఉన్న చౌరస్తాలు భీమాస్ కూడలి,, ఎమ్మిగనూరు సర్కిల్,, ఆదోని కొత్త బస్టాండ్,, ఆదోని పాత ఓవర్ బ్రిడ్జ్ లలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్యాస్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని మరి పవర్ ప్లాంట్లను ప్రైవేట్ ప్రక్రియ చేయరాదని,, రైతు వ్యతిరేక బిల్లులను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తినే వస్తువులు, నూనె కాడ నుండి వాడే ప్రతి సామాన్యుల, పై అధిక రేట్లు పెంచడం సామాన్య ప్రజలు ఎలా భరిస్తానని మధ్య తరగతి బీద ప్రజలు పనులు లేక డబ్బు లేక అల్లాడుతుంటే కేంద్రప్రభుత్వానికి కనబడడం లేదని పార్టీ నాయకులు సవాల్ చేశారు.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి రావాలని గ్యాస్ పెట్రోల్ ధరలను కిరాణా సామాన్లు పై ధరలను వెంటనే తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు,

### మోదీని దేశం నుండి తరిమి కొట్టే దినాలు త్వరలో వస్తా అన్న పార్టీ నాయకులు

రైతు వ్యతిరేక బిల్లులను రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు... రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే దినాలు త్వరలో వస్తాయని ప్రజా సంఘ నాయకులు అన్నారు... ఈ కార్యక్రమంలో వైఎన్ఆర్సిపి పార్టీ నాయకులు గురునాథ్ రెడ్డి,, గోపాల్ రెడ్డి,, ఆనంద్,, మున్నెర్,, టిడిపి నాయకులు భూపాల్ చౌదరి,, భాస్కర్ రెడ్డి,, దేవేంద్ర అప్ప,, బుద్ధారెడ్డి,, కౌన్సిలర్ వెంకటేష్,, తిమ్మప్ప,, రామస్వామి,, రంగస్వామి అసదుల్లా,, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవి శ్రీ ప్రకాష్,, దిలీప్,, వీరేశ్,, సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు,, అజయ్ బాబు,, లక్ష్మి రెడ్డి,, కల్వరి రాజు,, ప్రకాష్,, వీరేశ్ ,,మహానంద రెడ్డి,, లక్ష్మన్న గోపాల్ తదితరులు పాల్గొన్నారు...

### ఘనంగా ఆర్థిక మంత్రి బుగ్గన జన్మదిన వేడుకలు

డోన్ సెప్టెంబర్ 27, ( విభారె):ఘనంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను డోన్ వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, డైరెక్టర్ టీ ఈ చిన్న కేశవయ్య గౌడ్, నూతన ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మీట్ డైరక్టర్ శ్రీరాములు, సీనియర్ లాయర్ నాగభూషణం రెడ్డి, మంత్రి గోవిందారాజులు, వైస్సార్సీపీ నాయకులు ఏ సి పుల్లారెడ్డి, పోస్ట్ ప్రసాద్, దినేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు, ఆర్థిక మంత్రి బుగ్గన కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ్ మాట్లాడుతూ మన డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కె సాధ్యం అని ఆయన అన్నారు,

## భారత్ బంద్ కు మద్దతు ఇచ్చిన డోన్ యూటీఎఫ్ శాఖ




డోన్ సెప్టెంబర్ 27, ( విభారె): సోమవారం జరిగిన బంద్ కు యూటీఫ్ డోన్ శాఖ పూర్తిస్థాయిలో మద్దతు పలికారు, స్థానిక పట్టణంలో సీపీఎం ,సి ఐ టి యూ సి ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు, దేశవ్యాప్తంగా జరిగిన భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు యిచ్చి సిపిఎం, సిఐటియు తో కలిసి ర్యాలీ మరియు బహిరంగ సభలో పాల్గొనడం జరిగిందని కర్నూలు జిల్లా యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.ఎస్.బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు, జిల్లా నాయకులు మాణిక్యం శెట్టి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మూర్తి, సీనియర్ నాయకులు బివై సుబ్బారాయుడు మాట్లాడుతూదేశంలోపెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రించాలని, విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కాకుండా చూడాలని, నల్ల రైతు చట్టాలను రద్దు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో జి.సుబ్బారాయుడు, ప్రసాద్ రెడ్డి, బాలరంగారెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవరాయుడు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో భారత్ బంద్ విజయవంతం

శ్రీశైలం సెప్టెంబర్ 27, ( విభారె)27వ తేదీన శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో వర్షాన్ని సైతం లెక్కచేయని ఎర్రజెండాలు భారత్ బంద్ విజయవంతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక పాలనను నిరసిస్తూ వామపక్షాలు ఇచ్చిన భారత్ బంద్ ను సున్నిపెంట లో విజయవంతం అయ్యింది ఈ సందర్భంగా సీపీఐ ఏ ఐ టి యు సి ఏ ఐ వై ఎఫ్ మరియు న్యూ డెమోక్రసీ కాంగ్రెస్ తదితర పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని అలాగే కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చటం ఉపసంహరించుకోవాలని విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలని అలాగే ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వేపోర్టులు తదితర రంగాలను ఉద్దేశపూర్వకంగా పెద్ద పారిశ్రామికవేత్తల కు అప్పనంగా అప్పజెప్పడం లో కుట్ర దాగి ఉందని తెలిపారు అలాగే పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలను అడ్డు అదుపు లేకుండా పెంచడము సామాన్య ప్రజానీకానికి ఎంతో కష్టతరంగా ఉందని అన్నారు ఈ భారత్ బంధు విజయవంతం చేసిన నా వ్యాపార ఉద్యోగ కార్మికులకుకృతజ్ఞతలు తెలిపారు ఈ బంద్ కార్యక్రమంలో లో సిపిఐ కార్యదర్శి డి ఓబులయ్య : లక్ష్మయ్య టి మల్లికార్జున పులి రాజు బాబు ఆటో సంఘం నాయకులు ప్రెసిడెంట్ వి.వెంకట శివుడు క్యాషియర్ వెంకటేశ్వర్లు సెక్రటరీషబ్బీర్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ అంజి రాము పి వీరేష్ పి వెంకటేశ్వర్లు గౌస్ బాలాజీ శివలింగం తెలంగాణ శ్రీనివాసుల బోయ శ్రీరాములు తెలుగు బాబు సదాశివ వెల్లటూరి రాజు లక్ష్మయ్య నాని వెంకటేష్ మరియు న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మల్లికార్జున శ్రీను బెనర్జీ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ తదితరుల ఆధ్వర్యంలో దాదాపు వందమంది ర్యాలీలో పాల్గొన్నారు

## నాగ్ మూవీకి పాన్ ఇండియా హంగులు



నాగార్జున ప్రస్తుతం ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో 'ది ఘోస్ట్' అనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే విడుదల అయిన ఈ సినిమా ఫస్ట్ లుక్ టాలీవుడ్ రేంజ్ మించి బాలీవుడ్ రేంజ్ లో ఉందనే టాక్ వచ్చింది. పాన్ ఇండియా మూవీగా ఈ సినిమాను విడుదల చేస్తే బాగుంటుందనే అభిప్రాయం అక్కినేని అభిమానుల్లో వ్యక్తం అవుతోంది. చిత్ర యూనిట్ సభ్యులు కూడా సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ది ఘోస్ట్ సినిమా లో కీలక పాత్రలో కాజల్ ను నటింపజేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. షూటింగ్ ప్రారంభించాలనుకున్న సమయంలో కరోనా వల్ల షూటింగ్ వాయిదా పడింది. ఈ లోపు కాజల్ ప్రెగ్నెంట్ కావడం వల్ల ఆమెను తప్పించి మరో హీరోయిన్ ను ఈ సినిమా లో నటింపజేస్తున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాజల్ దాదాపుగా అన్ని ప్రాజెక్ట్ లను ముగించేసింది. ఆరంభం కాని ప్రాజెక్ట్ లను మాత్రం వదిలేసిందని టాక్. కాజల్ తప్పుకోవడం వల్ల పలువురు సీనియర్ హీరోయిన్స్ పేర్లు వినిపించాయి. ముఖ్యంగా త్రిష మరియు శ్రియల పేర్లు వినిపించాయి. నాగార్జునకు జోడీగా వీరిద్దరిలో ఎవరైనా చాలా బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అయితే ఈ సినిమా ను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయాలని భావిస్తున్నాం కనుక బాలీవుడ్ లో మంచి గుర్తింపు ఉన్న అమ్మాయిని తీసుకు వస్తే ఈ సినిమాకు అక్కడ మంచి క్రేజ్ ఏర్పడుతుంది కదా అని మేకర్స్ భావించారట. అందుకే ఈ సినిమాలో హీరోయిన్ గా బాలీవుడ్ హాట్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఆమె అయితే సౌత్ తో పాటు నార్త్ లో కూడా సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తుంది. అందుకే పాన్ ఇండియా అప్పీల్ ఇవ్వడం కోసం ఈ అమ్మడిని ఎంపిక చేశారని అంటున్నారు. ఈ విషయమై యూనిట్ సభ్యుల నుండి అధికారిక స్పందన రావాల్సి ఉంది. బాలీవుడ్ లో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వరుస సినిమాలతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు దక్కించుకుంది. అక్కడ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం వల్ల వచ్చిన స్టార్ డమ్ తో నాగ్ ది ఘోస్ట్ సినిమాకు అక్కడ మంచి బజ్ క్రియేట్ అయ్యేలా చేస్తుంది. అందుకే పాన్ ఇండియా మూవీస్ కు బాలీవుడ్ ముద్దుగుమ్మలను నటింపజేస్తారు. అలాగే ఈ సినిమాను కూడా పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయాలనే ఉద్దేశ్యం ఉండటం వల్ల జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ను నటింపజేస్తున్నారు అనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించి కొంత మేరకు షూటింగ్ పూర్తి చేయడం జరిగింది. ఒక వైపు ది ఘోస్ట్ సినిమాను చేస్తూనే మరో వైపు నాగార్జున బంగార్రాజు సినిమాను కూడా చేస్తున్నాడు. రెండు సినిమాలు కొద్ది తేడాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేలా ఉన్నాయి.

## మాతృక బాటలోనే 'దృశ్యం 2'..?


విక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ డ్రామా "దృశ్యం 2". మలయాళంలో సూపర్ హిట్ 'దృశ్యం 2' చిత్రానికి ఇది రీమేక్. 2014లో వచ్చిన 'దృశ్యం' సినిమాకి సీక్వెల్. వెంకీ నటించిన 'నారప్ప' సినిమా ఓటీటీలో విడుదలైన తరుణంలో ఈ రీమేక్ మూవీ కూడా డైరెక్ట్ ఓటీటీ విధానంలో రిలీజ్ అవుతుందని టాక్ వచ్చింది. డిస్నీ + హాట్ స్టార్ ఓటీటీ ఈ సినిమా స్ట్రీమింగ్ రైట్స్ తీసుకుందని వార్తలు వచ్చాయి. అయితే కొన్ని రోజుల క్రితం 'దృశ్యం 2' మేకర్స్ పునరాలోచనలో పడ్డారని..



థియేట్రికల్ రిలీజ్ కు వెళ్లాలని చూస్తున్నారని ప్రచారం జరిగింది. ఇప్పుడు తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం 'దృశ్యం' సీక్వెల్ ని ఓటీటీలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. అయితే ఇంతకు ముందు అనుకున్నట్లు డిస్నీ హాట్ స్టార్ లో కాకుండా.. ఈ చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబోతోందని అంటున్నారు. ఇదే కనుక నిజమైతే దసరా లేదా దీపావళి కి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. నిజానికి అమెజాన్ ప్రైమ్ వారు 'నారప్ప' తో పాటుగా 'దృశ్యం 2' హక్కులు కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు చేసారట. ఆ డీల్ సెట్ అవకపోవడంతో నారప్ప చిత్రాన్ని మాత్రమే తీసుకున్నారట. ఈ క్రమంలో ప్రస్తుతం తెలుగు కంటెంట్ మీద ఫుల్ ఫోకస్ పెట్టిన డిస్నీ హాట్ స్టార్ ఈ రీమేక్ సీక్వెల్ రైట్స్ కోసం సంప్రదింపులు జరిపారట. అయితే మేకర్స్ కోట్ చేసిన అధిక ధర వల్ల వెనక్కి తగ్గారట. ఈ నేపథ్యంలో మళ్ళీ అమెజాన్ తోనే డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే 'దృశ్యం 2' ఒరిజినల్ వెర్షన్ అమెజాన్ ప్రైమ్ లోనే డైరెక్ట్ ఓటీటీలో విడుదల అయింది. ఈ క్రమంలో ఇప్పుడు రీమేక్ కూడా అదే డిజిటల్ ప్లాట్ ఫార్మ్ లో రాబోతోందని అంటున్నారు. మరి త్వరలోనే మేకర్స్ దీనిపై క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇకపోతే "దృశ్యం 2" సినిమా సెన్సార్ కార్యక్రమాలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు వారు క్లీన్ 'యూ' (ఐ) సర్టిఫికేట్ జారీ చేశారు. సురేష్ ప్రొడక్షన్స్ – మాక్స్ మూవీస్ – రాజ్ కుమార్ థియేటర్స్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందుతోంది. డి.సురేష్ బాబు – ఆంటోనీ పెరుంబవూర్ – రాజ్ కుమార్ సేతుపతి దీనికి నిర్మాతలు. 'దృశ్యం' లో నటించిన నటీనటులు ఇందులోనూ కొనసాగుతున్నారు. వెంకటేష్ భార్యగా మీనా కనిపించనుంది. ఎస్తర్ అనీల్ – కృతికా – నదియా – నరేష్లతో పాటుగా సంపత్ నంది – పూర్ణ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సతీష్ కురూప్ సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

## టాలీవుడ్ లో మైనింగ్ టైకూన్ పెట్టుబడులా?

మైనింగ్ టైకూన్ గాలి జనార్ధన్ రెడ్డి గురించి పరిచయం అవసరంలేదు. మైనింగ్ కింగ్ గా ఎదిగిన గాలి ప్రత్యక్షంగా..పరోక్షంగా చాలా రకాల బిజినెస్ ల్లో పెట్టుబడులు పెట్టారు. ఆ రకంగా టాలీవుడ్ లోనూ ఆయన పెట్టుబడులున్నట్లు అప్పట్లో ప్రచారం సాగింది. టాలవుడ్ బడా నిర్మాతలతో ఆయనకు మంచి సాన్నిహిత్య ఉందని..ఆ



కారణంగా ఆయన పెట్టుబడులు సినిమా నిర్మాణ రంగంలోనూ ఉన్నాయని మీడియా కథనాలు వేడెక్కించాయి. నిర్మాతలకు ఆయన బ్యాంకర్లా పనిచేసారని గుసుగుసలు వినిపించాయి. అయితే గాలి జనార్ధన్ రెడ్డి అరెస్ట్ తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ఎక్కడ లావా దేవీలు అక్కడా నిలిచిపోయాయి. కొన్నాళ్ల పాటు ట్రాన్సాజాక్షన్ అన్ని స్టాప్ అయిపోయాయి. ఇదే రేంజ్ లో సినిమా పైనాన్స్ అంటే కడప నుంచి ఎక్కువగా సాగేవి. అక్కడ ఓ వర్గం నుంచి ప్రధానంగా పైనాన్స్ టాలీవుడ్ నిర్మాతలకు ధారాళంగా ఉండేది. రియల్ వెంచర్లతో పాటు సినిమా నిర్మాణంలో కడప నుంచి స్లీపింగ్ పెట్టుబడుదారులుండే వారు. అయితే కరోనా రాకతో సీన్ మొత్తం మారిపోయింది. నిర్మాతలంతా ఇప్పుడు రొటేషన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంక్షభాన్ని ముందే ఊహించిన ఆర్ బీఐ బ్యాకుల మెర్జింగ్ పై కొన్నాళ్లు గా సీరియస్ గా పనిచేస్తోంది. కరోనా రాకతో మారటోరియం విధించడం..త్వరితగతిన లోన్లు సాంక్షన్ కాకపోవడం వంటివి టాలీవుడ్ బడా నిర్మాతలకు ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో కొంత మంది బడా నిర్మాతలు మళ్లీ బెంగుళూరు వైపు మళ్లుతున్నారనే టాక్ వినిపిస్తోంది. మైనింగ్ టైకూన్ గాలి వద్ద భారీ ఎత్తున పైనాన్స్ తీసుకుంటున్నట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది. తమకున్న పరిచయాలతో చాలా మంది నిర్మాతలు ఇప్పుడు గాలిపైనే ఆధారపడుతున్నారని గుస గుసలు వినిపిస్తున్నాయి. అదే నిజమైతే గాలి మళ్లీ టాలీవుడ్ లో పరోక్షంగా చక్రం తిప్పడం మొదలైనట్లే.

## ప్రపంచంలోనే అత్యుత్తమ మ్యాచ్ ఫినిషర్.. జడేజాపై ప్రశంసల వర్షం

ఫేజ్2లో ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అఖరి బంతికి చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెన్నైకు ఒంటి చేత్తో గెలుపునందించాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ రెండింటిలోనూ సూపర్ పెర్ఫార్మెన్స్‌తో కోల్‌కతా నుంచి



మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. ఈ క్రమంలో మాజీలు, క్రికెట్ నిపుణులు జడేజాపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. జడేజా ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ అంటూ భారత మాజీ ఆటగాడు బద్రీనాథ్ ట్విట్టర్‌లో అభినందించాడు. భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా జడేజాను ప్రశంసించాడు. "చెన్నై అద్భుతమైన విజయం సాధించింది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లోను ఆదరగొట్టిన జడేజా.. చెన్నైను పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిపాడు" అని సెహ్వాగ్ ట్వీట్ చేశాడు. కాగా జడేజా కేవలం 8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సుల సహాయంతో 22 పరుగులు చేశాడు. 19వ ఓవర్ వేసిన ప్రసీద్ కృష్ణ బౌలింగ్‌లో 2ఫోర్లు, 2 సిక్స్‌లుతో జడేజా 22 పరుగులు రాబట్టాడు. దీంతో ఒక్కసారిగా మ్యాచ్ సమీకరణం 6 బంతుల్లో 4 పరుగులుగా మారిపోయింది. అయితే.. అఖరి ఓవర్ వేసిన నరైన్ తొలి ఐదు బంతులకీ మూడు పరుగులే ఇచ్చి శామ్ కరన్ (4), జడేజాని ఔట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారిపోయింది. కానీ.. చివరి బంతికి సింగిల్ తీసిన చాహర్.. చెన్నై సూపర్ కింగ్స్‌ని విజయతీరాలకు చేర్చాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190